

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం సీజ్



**కోహెడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మండలపరిధిలోనివింజపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. అదే గ్రామానికి చెందిన ద్యాగటి ప్రవీణ్‌కుమార్(35) బొలెరో వాహనంలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా వెంకటేశ్వపల్లి గ్రామ శివారులో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## కోరమీసాల మల్లన్నకు భక్తుల విరాళం




**కొమురవెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త** :మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి ఆదివారం భక్తులు తరలివచ్చారు. భక్తులుస్వామివారికినిత్యకళ్యాణం, అభిషేకాలు, పట్నాలు వేసిబోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ ఈవో టంకాల వెంకటేశం ఎప్పటికప్పుడు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. కాగా స్వామివారి సన్నిధిలో నిత్య అన్న ప్రసాదవితరణకు యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండకుచెందిన స్వామివారిభక్తుడు బొడిగె రాజుగౌడ్‌రమాదేవి దంపతులు రూ.50116విరాళంగా చెల్లించి ఏఈవో శ్రీనివాస్ చేతుల మీదుగా సభ్యత్వ రశీదు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైటప్:-టేక్మాల్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న దృశ్యం

## పోలీసు అమరుల త్యాగం మరువలేనిది

### అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి

**టేక్మాల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్క పోలీస్ పని చేస్తారని, అందుకు సమిష్టికృషి అవసరమని గుర్తించి అందరు సహకరించాలని అల్లాదుర్గం సర్కిల్ సిఐ రేణుకరెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఆదివారం టేక్మాల్‌లో 5 కిలోమీటర్ల మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి అని, సమాజ సేవలో పగలు రాత్రి తేడా లేకుండా శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రజారక్షణ కోసం ప్రాణత్యాగం చేయడానికికూడా వెనుకాడరని కొనియాడారు. విద్రోహశక్తులను ఎదిరించి ఎందరోపోలీసులువీరరమరణంపొందాలని వారిత్యాగాలు వెలకట్ట లేనివనిగుర్తు చేశారు. అమరులైన పోలీసుల సేవల్ని కొనియాడారు. పగలు రాత్రితేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతలను కాపాడటానికి పగలు, రాత్రి తేడా లేకుండా విధులను నిర్వర్తిస్తున్నారని, ఈ క్రమంలో ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తినిస్తాయన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. సీఐ, ఎస్సై రాజేష్ లను నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం, పెద్ద శంకరంపేట్, రేగోడు ఎస్బీలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, రమేష్, పోచయ్యతో పాటు పోలీస్ సిబ్బంది ,మండల ఆయా పార్టీల నాయకులు కమ్మరి సిద్దయ్య, నిమ్మ రమేష్, నాయికోటి భాస్కర్, చింతరవి, రవేష్‌నాయక్, సిద్ధిరాములు, రాజేందర్, తదితరులున్నారు.

## సైన్స్ ప్రతిభా పరీక్షలతో నూతన ఆలోచనలు

### జిల్లా ఇన్‌చార్జి మహేంద్రం



**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

సైన్సు ప్రతిభా పరీక్షలతో విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు, తార్కిక ఆలోచనలు, పరిశీలన నైపుణ్యాలు పెంపొందుతాయని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి మహేంద్రం అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం చెకుముకి సైన్స్ సంబరాలు 2025 సన్నాహక కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు తుమ్మ సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. శాస్త్ర ప్రచారం కార్యక్రమంలో భాగంగా ప్రతి యేటా నిర్వహించే సైన్స్ సంబరాలు ఈ యేడు సైతం ఘనంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.బాలరాజు మాట్లాడుతూ గత 35 యేండ్ల నుంచి సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనకై శాస్త్ర ప్రచారం కోసం అనేక కార్యక్రమాలు రూపొందిస్తూ అందులో భాగంగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రతిభా పరీక్షల్లో పాల్గొనడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధానర కార్యదర్శి కనకరాజు, శాస్త్ర ప్రచార కమిటీ కో-కన్వీనర్‌సాదత్‌అలీ, జిల్లాకమిటీసభ్యులుశోభ, బాలకృష్ణ, కె.ప్రశాంత్, నర్సింగరావు, కె.రామచంద్రం పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పట్టా అందుకున్న ఎస్ఐ సతీమణి




**పుల్‌కల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** పుల్‌కల్ ఎస్ఐ విశ్వజన్ సతీమణి నల్లా లత పిహెచ్‌డిలో పట్టాను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో 2018లోసోషయాలజీ విభాగంలో పిహెచ్‌డి అడ్మిషన్ పొంది ఆరేళ్ల పాటు సోషియాలజీ విభాగంలో చదువుతో ఒకగూరే ప్రయోజనాలతో పాటు ఇతర అంశాలపై పిహెచ్‌డి పూర్తి చేశారు. ఆదివారం కోర్సు పూర్తి కావడంతో లత ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. తల్లిదండ్రులు లేకపోయినా భర్త ఎస్ఐ నల్లా విశ్వజన్ సహకారంతో పిహెచ్‌డీ పూర్తి చేశానని నల్లా తల ఆనందం వ్యక్తం చేశారు. నయా పైసా కట్నం లేకుండా వివాహం చేసుకోవడంతో పాటు ఉన్నత చదువును అందుకునేందుకు అవకాశం కల్పించిన భర్త విశ్వజన్‌కు పిహెచ్‌డి పట్టాను అంకితం చేస్తున్నామని లత పేర్కొన్నారు. పిహెచ్‌డి పట్టాను అందుకున్న లతను పలువురు అభినందించారు.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు తథ్యం

### -నాచారం మాజీ డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్

**గజ్వేల్, అక్టోబరు 26 (ప్రభాతవార్త):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలుపొందడం తథ్యమని నాచారం ఆలయ మాజీ డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గత పది సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయన్నారు. గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి చేసిందేమీ లేదని, ఎన్నికల ముందు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఏ మొహం పెట్టుకొని ప్రచారం చేస్తుందని విమర్శించారు. గతంలో రెండుసార్లు మాగంటి గోపినాథ్ ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత జూబ్లీహిల్స్ ప్రజలదే అన్నారు. మరోసారి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించి మాజీ సిఎం కెసిఆర్‌కు కానుకగా ఇస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మద్యం దుకాణాల కేటాయింపు పకడ్బందీగా ఏర్పాట్లు

### 93 దుకాణాలకు 2782 దరఖాస్తులు

### లక్కెవరిదో కిక్కు ఎక్కించేదేవరో..!

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**



జిల్లాలోనిమద్యం దుకాణాల కేటాయింపు కోసం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో గల సీసీ గార్డెన్‌లో జిల్లాలోని 93 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిన కేటాయించనున్నారు. జిల్లాలోని 93 మద్యం దుకాణాలలో ఎస్సీలకు 9, గౌడ్‌లకు 16 కేటాయించగా మిగితా దుకాణాలను జనరల్‌కు కేటాయించిన విషయం తెలిసిందే!. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గత నెల 26 నుంచి అక్టోబర్ 18 వరకు మద్యం దుకాణాలకు జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ 18న బీసీ జెఎసి రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపు నివ్వడంతో దీంతో ప్రభుత్వం మరోసారి దరఖాస్తుల స్వీకరణను 23 వరకు పొడిగించింది. జిల్లాలో గతంలో 4166 దరఖాస్తులు రాగా ఈ యేడు 2782 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గతంలో మద్యం దుకాణాల ఫీజు రూ.2 లక్షలు ఉండగా ఈ యేడు రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాల ఫీజును రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచడడంతో దరఖాస్తులు తక్కువగా వచ్చినట్లు తెలుస్తుంది.జిల్లాలో వచ్చిన 2782 దరఖాస్తులకు గానూ ఈ యేడు రూ.83.46 లక్షల ఆదాయం వచ్చింది. గతంలో కంటే ఈ యేడు దరఖాస్తుల రూపంలో అదనంగా రూ.14 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**నేడు మద్యం దుకాణాల కేటాయింపు**

**లక్కెవరిదో కిక్కు ఎక్కించేదేవరో..!.**

జిల్లాలోని 93 మద్యం దుకాణాలకు గానూ 2782 దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 27న జిల్లా కేంద్రంలోని కరింగనర్ రోడ్డులో గల సీసీ గార్డెన్‌లో మద్యం దుకాణాలను లాటరీ పద్దతి ద్వారా కేటాయించడానికి అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా లాటరీ పద్దతిన దుకాణాలను కేటాయించనున్నారు. మద్యం దుకాణాల కేటాయింపులో ఎవరికి ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా డిజిటల్ స్క్రీన్ ప్లే ఏర్పాటు చేస్తున్నారు. దీంతో దరఖాస్తు దారులు తమకు లక్కు వరిస్తుందో లేదో అని ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. దరఖాస్తు దారుల్లో లక్కు ఎవరికి వరిస్తుందో మరి కిక్కు ఎక్కించేదెవరో వేచి చూద్దాం మరి.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**




కామన్‌డైట్‌మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారపదార్థాలతోరుచికరంగాభోజనం అందించాలని జిల్లాకలెక్టర్‌కె.హైమావతిఆదేశించారు. కెసిఆర్‌నగం లోని మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ బీసీ బాలురగురుకులపాఠశాలనుఆమెఆదివారం ఆకస్మికంగా తనిఖీచేసిమధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అన్నిరిజిస్టర్లను, స్టోర్ రూమ్‌లో కూరగాయలు,సరుకులనుతనిఖీ చేసి మాట్లాడారు .వంటగదిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

విద్యార్థులకు నాణ్యమైనభోజనం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రశాంతంగా లైసెన్సుడ్ సర్వేయర్ స్పెల్-2 పరీక్షలులైసెన్సుడ్ సర్వేయర్ స్పెల్-2 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్ల కోసం దరఖాస్తు చేసుకొని రెండు నెలలు శిక్షణ పొందిన అనంతరం ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేయర్లుగా శిక్షణను పొందిన అభ్యర్థులకు నిర్వహించిన పరీక్షా సెంటర్‌ను ఆమె సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పర్యవేక్షణ చేవారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి వరకు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 153 మందికిగానూ 130 మంది పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ వివరించారు. ఆమె వెంట ఏడి సర్వే ల్యాండ్ వినయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## దుర్గమ్మ నామస్మరణతో దద్దరిల్లిన ఏడుపాయల..



వనదుర్గాదేవి

**పాపన్నపేట,అక్టోబర్26,ప్రభాతవార్త** :అమ్మల గన్నా అమ్మ మాయమ్మ దుర్గమ్మ అంటు భక్తుల నామస్మరణ లతో ఏడుపాయల వన దుర్గ భవాని మాతక్షేత్రంలో దద్దరిల్లింది. ,ఆదివారంప్రభుత్వ సెలవు దినాలు రావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను దర్శించుకునేందుకు విచ్చేయడంతో ఏడుపాయల క్షేత్రం భక్తుల తో సందడిగా మారింది. వేకువ జామున నే వేద పండితులు వేద మంత్రాల మధ్య అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు వివిధ రంగుల పువ్వులతో అమ్మవారుదగాలాడుతుఆధ్యాత్మికత ఉట్టిపడేలాఅలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులుమంజీరా నది మడుగులు, చెక్‌డ్యాం,పాయలల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్ లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది, పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిగా మరి కొందరు అమ్మవారిక ఓడిబియ్యం,తలనీలాలు,బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు .దిగ్బంధం నుండి విముక్తి అయిన ఆలయం పరిసరాలు వరద ఉధృతి తాకిడికి దెబ్బతినడంతో వాటిని మరమ్మతులు చేయక పోవడంతో ఇబ్బందులు భక్తులకు తప్పలేదు.ఆలయ అధికారులు భక్తుల ఏర్పాట్లపై పలు విమర్శలు వెల్లువెత్తాయి. వేద పండితులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, నాగరాజు శర్మ, మురళి శర్మ, రాజశేఖర్ శర్మ,లుపూజలుచేపట్టగా.ఏడుపాయలలోఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండ పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తమ సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు చేపట్టారు.



## గజ్వేల్‌లో సంచార జాతుల రాష్ట్ర స్థాయి కళా ప్రదర్శనలు

### ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించిన పట్టణ ప్రజలు

**గజ్వేల్, అక్టోబరు 26 (ప్రభాతవార్త):**




కవయిత్రి నాగలక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం

గజ్వేల్ పట్టణంలో రాష్ట్ర స్థాయి సంచార జాతుల కళాప్రదర్శనలుసామాజిక సమరసత వేదిక, విముక్తసంచారజాతులఅభివృద్ధి మండలి ఆధ్వర్యంలోఆదివారంపట్టణంలోనిసరస్వతి శిశుమందిర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాసామాజికసమరసత వేదిక తెలంగాణ రాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేష్‌బాబు, కన్వీనర్ అప్పాల ప్రసాద్‌లు ముఖ్య తిథులుగా పాల్గొని వారుమాట్లాడుతూవిముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలోభారతీయ సంస్కృతి విలువలను తరతరాలుగా అందించే సంచార జాతుల కళా ప్రదర్శనలుగజ్వేల్‌కేంద్రంగారాష్ట్రంలోనే మొదటిసారిఇ లాంటికార్యక్రమాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. వివిధ వర్గాలకు ఆశ్రిత కులాలకు కుల చరిత్రలు చెప్పే జీవనం గడిపే విముక్త సంచార జాతుల వారి కళలు సమాజ చైతన్యానికి ఉపయోగపడ్డాయని, వాటిని ముందు తరాల వారికి తెలిపే విధంగా ఒక గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా హాజరై సంచార జాతుల కళా ప్రదర్శనను తిలకించడం జరిగిందన్నారు. సంచార జాతుల జీవన విధానంపై ఒక పుస్తకం పాఠకులకు అందించాలన్నదే మా ఆలోచనఅన్నారు.పురాతనకాలంనుండి భారతదేశ ఉపనిషత్తులు,మహాభారతం,భాగవతం, రామాయణం లోని విలువలను గ్రామీణ ప్రాంత, పట్టణప్రాంత ప్రజలకు వారి కళల ద్వారా అందిస్తూ సమాజాన్ని జాగృతి చేయడం వల్లనే ఇప్పటికీ భారత ప్రజలు విలువలకు ప్రాణం ఇవ్వడానికి ముఖ్య కారణమన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశం సంచార జాతులను ఒకే వేదికపైకి తీసుకురావడం, వారి జీవన సంస్కృతిని ప్రజలకు అవగాహన కల్పించడమే అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన32 సంచార జాతుల కళా ప్రదర్శనలు చూపరులనుఅమితంగా ఆకట్టుకున్నా యన్నారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా చేర్యాల పట్టణానికిచెందినకవయిత్రి నాగలక్ష్మి వివక్షత అనేపాటరాసినందుకుసన్మానించి మెమొంటోను అందజేశారు.విముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి ప్రధానకార్యదర్శి చిరంజీవి, సామాజిక సమరసతా వేదిక మహిళా కన్వీనర్ కరెడ్లరుక్మిణి, డాక్టర్ మంద సాయినాథ్‌రెడ్డి, డాక్టర్ మీలా శ్రీధర్, డాక్టర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గింజను కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలి

### సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి



మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధరను చెల్లించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సూచన మేరకు ఆదివారం ఆయన పట్టణంలోని మార్కెట్ యార్డును సందర్శించి మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు యార్డుకు తీసుకవచ్చిన మొక్కజొన్న ధాన్యం తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సకాలంలో రాష్ట్రసర్కార్‌ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతోనే రైతులు ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులకు అమ్ముకొని నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ సర్కార్ హయాంలోఏనాడురైతులకు ఇలాంటి ఇబ్బందులు రాలేదన్నారు.వర్షానికి తడిసిన ధాన్యంతో పాటు ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.మార్కెట్ యార్డులో ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని మార్కుఫెడ్ అధికారులతో మాట్లాడారు.రైతులు ఆధైర్యపడొద్దని హరీష్‌రావు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తమ దృష్టికి తేస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహాం లభ్యం

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**

మండల పరిధి ధర్పల్లి శివారులోని హల్దివాగులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఆదివారం అటుగా వెళ్తున్న రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ నారాయణగౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని మహిళ వయస్సు 45 నుండి 50 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. మహిళ ముఖం గుర్తుపట్టని విధంగా ఉందని, ఒంటిపైన నలుపు రంగు జాకెట్, ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉందని, ఎవరైనా మృతదేహాన్నిగుర్తుపడితే చిన్నశంకరంపేట పోలీసులను సంప్రదించాలని తెలిపారు. మహిళ ఆత్మహత్య చేసుకుందా లేదా ఎక్కడైనా హత్య చేసి మృతదేహాన్నిఇక్కడపడేశారాఅనేకోణం పోలీసులు విచారణ చేస్తున్నారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడి మృతి

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**



అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధి అంబాజీపేటకు చెందిన వెంకటేశం (36) ,రేణుకలు కూలివనులుచేసుకుంటూజీవనం సాగిస్తున్నారు. వెంకటి శనివారంరాత్రి గవ్వల పల్లిలో మద్యాన్ని అధికంగా సేవించి మద్యం దుకాణం పక్కన కిందపడి మరణించాడు. ఉదయం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లుఎస్ఐ తెలిపారు. మృతునికి సాయితేజ(12)అభి(9)లు ఉన్నారు.

## ఘనంగా ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్ట



**చిన్నశంకరంపేట,అక్టోబర్26,ప్రభాతవార్త:**చిన్నశంకరంపేట పట్టణంలోనిశ్రీలక్ష్మీ నర్సింహా ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంబాభీషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరంలక్ష్మీనర్సింహా స్వామి కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే బంద్ చేస్తాం



**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 26, ప్రభాతవార్త** :రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనాన్ని వెంటనే అమలు చేయాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామిడిమాండ్ చేశారు.మధ్యాహ్నభోజన కార్మికుల యూనియన్ జిల్లా 4వ మహాసభ జిల్లా అధ్యక్షురాలు బెల్లి రాజమణి అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. 8 నెలలుగా పెండింగ్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే నవంబరు 1 నుంచి మధ్యాహ్న భోజనం బంద్ పెడతామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత 8 నెలల నుంచి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూరగాయలకు, కోడి గుడ్లకు అదనంగా రేట్లు పెంచి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిఐటియూ, కార్మికుల యూనియన్ ప్రతినిధులు సందబోయిన ఎల్లయ్య, చొప్పరి రవికుమార్ సి.హెచ్.బాలలక్ష్మి, ప్రమీల,సంతోష, భూలక్ష్మి, లతా, మల్లమ్మ, శారద, భాగ్య, నరసవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి దర్పణం యాగం నాటకం

### తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. రమణాచారి

**రవీంద్రభారతి, అక్టోబరు 26 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యానికి దర్పణం పడుతూ ప్రతీ రాజకీయ నాయకుడికి ఉండవలసిన ముఖ్యలక్షణం నిస్వార్థంగా జీవించడమని చెప్పే సందేశాత్మక నాటకమే యాగం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలిపారు.డబ్బు సంపాదనలోపడి ప్రజలను మర్చిపోయి యాగాలను, సర్వేలను నమ్ముకుంటే పరాజితుడిగా మిగులుతాడని, ప్రజలకు దగ్గరైతేనే నాయకుడుగా భవిష్యత్తు ఉంటుందని ఈ నాటకం స్పష్టం చేస్తుందన్నారు. ఈమేరకు రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కళాంజలి, హైదరాబాద్ వారి సమర్పణలో శ్రీశైలమూర్తి రచన, కొల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో 27 సోమవారం రాత్రి 6.45గంటలకు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో యాగం నాటకం ప్రదర్శనకు సంబంధించిన ఆహ్వానపత్రికను కె.వి.రమణాచారి ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. ముఖ్యపాత్రల్లో మోహినిగా డా. శ్రీజ సాదినేని, యుగంధర్‌గా శశిధర్ పరశురాంగా సుబ్బారావు, ప్రాణమిత్రగా అవినాష్, నేకేడ్‌రాజుగా తిరుమల, స్వామిగా కొల్లా రాధాకృష్ణలు నటించనున్నట్లు, సురభి నాగరాజు సంగీత సమకూరుస్తారని, అధికసంఖ్యలో కళాప్రియులు విచ్చేసి నాటకాన్ని ఆస్వాదించి రంగస్థల రంగాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ కాథలిక్ చర్చికి నూతన కమిటీ



చర్చి కమిటీ ప్రతినిధులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త :** అంబర్‌పేట్ ఓవైసీనగర్ లోని సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ కాథలిక్‌చర్చి ఇటీవల నూతన కమిటీ ఏర్పాడింది. ఈ సందర్భంగా ఆదివారం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, అంబర్‌పేట కార్పొరే టర్ విజయ్‌కుమార్‌గౌడ్‌ను ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఈ నెల 28వ తేదీ మంగళవారం ఉదయం జరగనున్న చర్చి ప్రారంభోత్స వానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్లను ఆహ్వానిం చారు. అలాగే నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే,కార్పొరేటర్లు అభినందనలు తెలిపారు.

## సామాజిక న్యాయం రచనల్లో ప్రతిబింబించాలి

### పూర్వ బిసి కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు



గ్రంథాలను ఆవిష్కరిస్తున్న బిఎస్ రాములు

**చిక్కడపల్లి అక్టోబరు 26 (ప్రభాతవార్త):** యువ రచయితలు, కవులు, కవయిత్రులు సామాజిక న్యాయం కోసం సాహిత్యాన్ని సృష్టించాలని పూర్వ బిసి కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారతీయ సాహిత్యం అనువాద ఫౌండేషన్ సౌజన్యంతో విమలా సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా. బిక్కి కృష్ణ అధ్యక్షతన రెండు పుస్తకాల ఆవిష్కరణల సభ జరిగింది. ఈ సందర్భంగా బి.ఎస్.రాములు రాసిన అఖిల భారత పర్యటన, మామిడిపెల్లి ఇంద్రాణి రాసిన ఇంద్రకమలం పుస్తకాలను బైస్ దేవదాస్, బి.ఎస్.రాములు ఆవిష్కరించారు. ఇంద్రాణి చిన్న వయసు లోనే అద్భుత కవిత్వం రాశారని అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాహితీవేత్తలు సంగిశెట్టి శ్రీనివాస్, డా. జెల్ది విద్యాధర్, నారగోని, బైస దేవదాస్, డా.అనంతపద్మనాభరావు, మువ్వా శ్రీనివాసరావు, కవయిత్రులు జ్వలిత,జాజుల గౌరి, డా.రాధా కుసుమ పాల్గొని ప్రసంగించారు. యువ కవయిత్రి ఇంద్రాణి ఇంద్రకమలం కవితాసంపుటిలో అనేక అంశాలపై, అధునాతన ప్రతీకలతో సహజ భావోద్వేగాలతో అద్భుత కవిత్వం పండించారన్నారు. ఈ సందర్భంగా అతిథులతోపాటు గ్రంథ రచయితలను ఘనంగా సన్మానించారు.

## ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

### చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి




ఉచిత దంత వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**నార్సింగి, అక్టోబరు 26 ప్రభాతవార్త :** ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ కార్పొరేషన్‌లోని కిస్మత్‌పూర్‌లో ద్వారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది.పెద్దఎత్తున ప్రజలు పాల్గొని దంతాలు, కళ్లు, కిడ్నీ, బిపి, షుగర్, థైరాయిడ్, జీర్ణక్రియలకు సంబంధించిన పరీక్షలు చేయించుకొని, మందులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యానికి గంట సమయాన్ని కేటాయించాలని, వాకింగ్, రన్నింగ్, వ్యాయామం, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానంలకు కేటాయించాలని, సీజనల్ పళ్లను విధిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కన్వీనర్ అన్నపురెడ్డి భీమార్జున్‌రెడ్డి, మహాలింగంగౌడ్, మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్‌నాయక్, ద్వారా ఫౌండేషన్ అధ్యక్షులు నీరుడు పవన్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా అరోరా పీజీ కళాశాలల స్నాతకోత్సవం

**చిక్కడపల్లి అక్టోబరు 26 (ప్రభాతవార్త):** బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళా భవన్‌లో రామంతాపూర్ అరోరా పీజీ కళాశాల ఆధ్వర్యంలో స్నాతకోత్స వ కార్యక్రమం సమారోహ్ 2025 పేరుతో జరిగింది. ముఖ్య అతిథిగా అకడమిక్ అండ్ రీసెర్చ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అడ్మినిస్ట్రేషన్ డీన్ ప్రొ. కుమార్ సురేష్ హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించి ప్రసంగించారు సభలో ప్రత్యేక అతిథిగా, కోజికోడ్ ఐఐఎం ప్రొఫెసర్ శ్రీధర్, నోవాటిస్ నోవార్టీస్ డిజిటల్ డేటా టెక్నాలజీస్ డైరెక్టర్ తేజ్ కుమార్ వంగ వేటి, పెయిన్ గెస్ట్ ఆన్లైన్నా వ్యవస్థాపక సీఈవో కే హరికృష్ణ, అరోరా విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ నిమ్మటూరి రమేష్ బాబు, చైర్మన్ నిమ్మటూరి అనుదీప్, డైరెక్టర్లు డాక్టర్ ఎం మాధవి, వైస్ ప్రిన్సిపల్స్ సిహెచ్ సతీష్, ఈ దేవేందర్ రావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు,వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కార గ్రహీత గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక స్ఫూర్తిదాయకమైన ప్రసంగ కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. స్నాతకోత్సవం సందర్భంగా 7 బంగారు పతకాలు, 40 ప్రతిభా పట్టాలు, 920 డిగ్రీ పట్టాలు విద్యార్థులకు అందజేశారు. అంకిత ముదేటి ,ధనుష్ తొడిచెట్టి అనే విద్యార్థులు ఎంసి ఏ కోర్స్ లోయూనివర్సిటీ ఫస్ట్ రాంక్ సంపాదించారు. అలాగే టాప్ టెన్ ఎం సి ఏ విద్యార్థులు ప్రతిభ పట్టాలు కైవసం చేసుకున్నారు. ఎంబి ఏ లో కంటల సాహితి, సకిలం రక్షి త మొదటి ర్యాంక్ సాధించారు.టాప్ పది ర్యాంకుల విద్యార్థులు సాధించిన వారందరు పతకాలు అందుకొన్నారు.

# బిసి రిజర్వేషన్లకు 4 నుంచి నిరాహార దీక్షలు

### బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్ కృష్ణయ్య




బిసి విద్యార్థి దీక్ష పోస్టర్ ఆవిష్కరిస్తున్న బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త**

స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం నవంబరు 4 నుంచి 8 వరకు నిరాహార దీక్షలు చేపట్టాలని యూనివర్సిటీ విద్యార్థుల నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం బిసి భవన్‌లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు యూనివర్సిటీ జాబ్ చైర్మన్ జాపాల ప్రసాద్ నాయకత్వంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి దీక్ష వాల్‌పోస్టర్‌ను ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించి మాట్లాడారు. స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేయాలని ఆయన విద్యార్థి నాయకులకు పిలుపునిచ్చారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి. అదే విధంగా రాజ్యాంగ సవరణకు మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు. యూనివర్సిటీ జాబ్ చైర్మన్ జాపాల ప్రసాద్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రారంభమయ్యే ఉద్యమం రాష్ట్రమంతటికి విస్తరింపచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రంగసాయి బట్టు, మొలుగురి బచ్చయ్య, బీసీ స్టూడెంట్స్ జేఏసీ వైస్ చైర్మన్, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు వెంకట్, మామిడాల రవి కుమార్,, కోలా శేఖర్, వెంబటి అబిలాష్,అధికారం ప్రతినిధులు కదారి రమేష్, నూకల మధు, ప్రణయ్ భాస్కర్, శ్రీధర్ యాదవ్, సంతోష్, లింగేష్,శివ, కార్తీక్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల సాధనకు బిసి కులాలు ఉద్యమించాలి

### బిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్




మాట్లాడుతున్న దండి వెంకట్

**చిక్కడపల్లి అక్టోబరు 26 ప్రభాతవార్త :** విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 బిసి రిజర్వేషన్ల సాధనకై బిసి కులాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర సాధన తరహాలో గ్రామ స్థాయిలో ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ పిలుపునిచ్చారు. ఆదివారం బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిసి కులాల ప్రజలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో తమ జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించడంతో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్, టిడిపి, వైసిపి తదితర ఆధిపత్య కులాల యాజమాన్యం లోని అన్ని రాజకీయ పార్టీలు తాము బిసి కులాల ప్రజల పోరాటాలకు మద్దతుగా నిలుస్తున్నట్లు రాజకీయ లబ్ధికోసం ఉద్యమాలను పక్కదారి పట్టించే కుట్రలు చేస్తున్నాయని దండి వెంకట్ ఆరోపించారు. తెలంగాణలో 42 రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇస్తున్నట్లు చెప్పే బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు పార్లమెంట్ సమావేశాల్లో చట్టం చేయాలని ఎందుకు పార్లమెంట్‌లో డిమాండ్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. బిసి కులాల ప్రజలు తమ తమ కులాల వారిగా తమ జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ పోరాటం చేయాలని దండి వెంకట్ పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఔట్ సోర్సింగ్ వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్న బహుజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిఎల్‌పి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్దిరాములు, ఉపాధ్యక్షురాలు సబ్బని లత, రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్ల సాయి కృష్ణ, ఎలమినేటి శ్రీశైలం, రాష్ట్ర కోశా ధికారి మారోజు సునీల్ కుమార్, నిజామాబాద్, కామారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా, నాగర్ కర్నూల్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాల పార్టీ కన్వీనర్ వై.అనిల్‌కుమార్, ప్రవీణ్, టి.సంజయ్, దబ్బెట ఆనంద్, ఎన్. ఎల్లయ్య, బి. జగదీష్, ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

## అల్కాపూర్ టౌన్‌షిప్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

**నార్సింగి, అక్టోబరు 26 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఉన్న ట్రాఫిక్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు అర్వపల్లి వంశీ పేర్కొన్నారు. ఆదివారం ట్రాఫిక్ ఎస్.ఐ కృష్ణకు అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రధాన కూడళ్లను, రాంగ్‌రూట్ డ్రైవింగ్‌లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, రద్దీ ప్రాంతాలను వంశీ చూయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల వేగానికి కళ్లెం వేసేందుకు కూడల్ల వద్ద ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేయాలని, రద్దీగా ఉండే కూడళ్ల వద్ద ట్రాఫిక్ కానిస్టేబుళ్లను నియమించాలని కోరారు. వాహనాలు వేగంగా దూసుకెళ్లడం వలన తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు గాయాలపాలవుతూ, ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ట్రాఫిక్ అధికారులు అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని సమస్యను వెంటనే పరిష్కరించాలని వంశీ కోరారు. ట్రాఫిక్ ఎస్.ఐ కృష్ణ రోడ్లపై ఉన్న ట్రాఫిక్ సమస్యను కళ్లారా చూసి, ఏఏ కూడళ్లల్లో సిగ్నళ్లను ఏర్పాటు చేయాలో పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయంను తీసుకెళ్లి త్వరలోనే పనులు జరిగేలా చూస్తామని కాలనీ వాసులకు హామీనిచ్చారు. ఎస్.ఐ కృష్ణ స్పందన పట్ల అధ్యక్షులు వంశీ, ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున, ప్రదీప్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్ నాయుడు, కిషన్, జయప్రకాశ్‌రెడ్డి, కిషన్‌రావ్, అశ్విన్ తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇందిరాపార్కులో విజయవంతంగా పుస్తక పఠనం

**ముషీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** గ్రంధాలయ ఉద్యమంలో భాగంగా నెలనెల నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా ఇందిరాపార్కులో చేపట్టిన పుస్తక పఠన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ప్రముఖ కవులు, రచయితలు, ప్రచురణ కర్తలు, రచయిత్రుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రంధాలయాలను స్థాపిస్తున్న బాల ఉద్యమకారిణి చిన్నారి ఆకర్షణ పార్కులోని పిల్లలను ఉద్దేసించి మాట్లాడుతూ పుస్తకం చదివితే మానసిక ప్రశాంతత ఉంటుందని, పిల్లలు జీవితంగా బాగా ఎదుగుతారని తెలిపింది. ప్రముఖ కవి యాకుబ్ మాట్లాడుతూ పుస్తకాలను ప్రేమించాలని, పుస్తకాలను చదవాలని, మంచి పుస్తకాలను చదివితేనే ఏ సమాజమైనా సన్మార్గంలో ఎదుగుతుందని అన్నారు. ప్రముఖ రచయిత ఏకే ప్రభాకర్ మాట్లాడుతూ చదివే పిల్లల కోసం సెల్‌కు దూరంగా సాహిత్యాన్ని పరిచయం చేయటానికి చేపట్టిన మరో గ్రంధీలయ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా ప్రాంతంలో గ్రంధాలయ ఉద్యమాన్ని కొనసాగిస్తున్న మంచికంటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణలో గ్రంధాలయ ఉద్యమాన్ని అన్ని ప్రాంతాలకు విస్తరింపచేయాలని సూచించారు. ఉద్యమ ప్రచారకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో కళాశాలలో గ్రంధాలయాలు నెలకొల్పుతూ, విద్యార్థులచే ప్రతిరోజూ పుస్తక పఠనం చేయించాలని సూచించారు. బందారు విజయ నేతృత్వంలో జరిగిన కవి సమ్మేళనంలో గిరిజ, క్రాంతి నల్లూరి, రేణుక అయేల, దేశరాజు, మందరపు హైమావతి, రామ్మోహన్‌రాజు, సైనరకియాటిస్ట్ సౌదామిని తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మోసాలను ఎండగట్టాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 26, ప్రభాతవార్త :** పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ మోసాలను జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చేసిన అన్యాయాన్ని ప్రజల్లో ఎండగట్టాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీమిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద వారికి అండగా ఉండే పార్టీ అని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకుతిన్నారన్నారు. బీఆర్ఎస్ దోపిడీని భరించలేకే ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకోవడం జరిగిందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా పెద్ద ఎత్తున కనిపిస్తుందని గత పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ స్వయంగా తమ అభ్యర్థి గురించి మాట్లాడడంటే మా విజయం అక్కడే అర్థమౌతుందని పేర్కొన్నారు. నిజంగా అభ్యర్థి రౌడీ అయితే పోయిన ప్రభుత్వంలో ఎన్ని కేసులు ఉన్నాయో బీఆర్ఎస్ ప్రభుత్వం బయటపెట్టాలని అన్నారు. జూబ్లీహిల్స్ అంటే క్లాస్ పీపుల్స్ అని అందరూ అనుకుంటారు కాని ఇది మాస్ ఏరియా అని తెలిపారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మేపరిస్థితిలేదని పేర్కొన్నారు.

## రమణీయం "కస్తూరి కూచిపూడి నృత్యం"

**చిక్కడపల్లి అక్టోబరు 26 ప్రభాతవార్త :**

ప్రముఖ సాంస్కృతిక సంస్థ "కన్నడ నాట్యరంగ" ఆధ్వర్యంలో ఆదివారము బాగ్ లింగంపల్లి సుందరయ్య కళా నిలయంలో జరిగిన "కస్తూరి కూచిపూడి" నృత్య కార్యక్రమ ఆద్యంతము అలరించింది. బెంగుళూరుకు చెందిన ప్రముఖ నర్తకీమణి విదుషి రాజశ్రీ హుళ్ళ తన బృందమ్ తో కలిసి తొలిసారిగా హైదరాబాద్‌లో ప్రదర్శించిన "సీతా రాఘవ" నృత్యరూపక కన్నులపండువగా సాగింది. రాజశ్రీ నృత్యాభినయం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ నృత్య రూపకాన్ని ప్రముఖ కన్నడ కవి, కర్ణాటక రాజ్యోత్సవ పురస్కార గ్రహీత ఎం.ఆర్. సత్యనారాయణ రచించారు. అనంతరం హైదరాబాద్ నృత్యకళాకారిణి, గురు మధుమతి కులకర్ణి "నూపురవాణి" శీర్షికన ప్రముఖ కవులు పురందర దాసు, కనక దాసుల అరుదైన ఆధ్యాత్మిక కీర్తనలకు కూచిపూడి నృత్యం చేసి ప్రేక్షకులను రంజింపజేసారు. "కస్తూరి కూచిపూడి" నృత్య ప్రదర్శన గోదావరి మరియు కావేరీ నదుల సంగమంలా సాగింది. బెంగళూరు మరియు హైదరాబాద్ కు చెందిన నృత్య గురువులు ఒకే వేదికపైన నృత్య ప్రదర్శన ఇవ్వడం ఈ కార్యక్రమ ప్రత్యేకత.ఈ సందర్భంగా ప్రముఖ కన్నడ నాట్యరంగ కళాకారులు బి. చంద్రశేఖర్ రావు ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సంస్థ అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి, కార్యదర్శి డి. రామచంద్ర, సంస్థ ప్రముఖులు కరోడి నిరంజనరావు, సుమతి లు కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు.

# కూచిపూడి పాఠ్యాంశాలపై గురువుల సూచనలు పరిశీలిస్తాం

### తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు




సదస్సుల్లో పాల్గొన్న నాట్యగురువులు, నాట్యకళాసమితి సభ్యులతో రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు

**నాంపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త :**

కూచిపూడి నృత్య సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులకు గడచిన నాలుగు దశాబ్దాలుగాఉన్న సిలబస్‌ను పునఃసమీక్షించి నూతన సిలబస్‌ను రూపొందించాల్సిన అవసరముందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు అన్నారు. పరీక్షల నిర్వహణలో, ప్రాయోగిక పరీక్షలలో నాట్యగురువులకు పరీక్షా అధికారులకు మధ్యగల అంతరాలు, అపోహలను తొలగించి ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు, వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు. సిద్ధ నాట్యకళా సమితి శనివారం ఉదయం నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో కూచిపూడి నాట్యం సర్టిఫికెట్ పరీక్ష, ప్రథమ సంవత్సరం, సిద్ధాంతం మరియు ప్రాయోగిక అంశాలపై శాస్త్ర సమీక్ష-1 శీర్షికన నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన కోట్ల హనుమంతరావు శాస్త్ర సమీక్షా సభ్యులుగా విచ్చేసిన నాట్యగురువులు డా. భాగవతుల సేతురాం, డా. పసుమర్తి శేషుబాబు, డా. పసుమర్తి శ్రీనివాస శర్మ, డా. వేదాంతం సత్యనరసింహాశాస్త్రి, డా. డి. శ్రీదేవి, డా. ఎస్.ఉషారాణి, డా. కె.అనితలతో పాటు నాట్యకళాసమితి నిర్వాహకులు సుధామాల, రేణుక, భరణి, నళిని, చంద్రశేఖర్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రసంగించారు. నాట్యకళాసమితి జంట నగరాల్లో ప్రముఖ కూచిపూడి నాట్యగురువులు అందరినీ ఒకే వేదికపైకి ఆహ్వానించి అద్భుత సదస్సును నిర్వహిస్తున్నందుకు ఎంతగానో అభినందించారు. సభకు వాణి రమణ స్వాగతం పలికి సదస్సు వివరాలను వెల్లడించారు. అనంతరం డా. సుమిత్ర పార్థసారధి సమన్వయంలో జరిగిన సదస్సులో పాల్గొన్న కూచిపూడి నాట్య గురువులందరూ మాట్లాడుతూ ముఖ్యంగా పరీక్షా విధివిధానాలకు ఒక దిశ నిర్దేశం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో జరగాల్సిన ఆవశ్యకతను విశదీకరించారు. కూచిపూడి పరీక్షల సిలబస్ పునః సమీక్షకు శ్రీకారం చుటిన సిద్ధ నాట్య కళాసమితిని అభినందించారు.

## మానసిక ప్రశాంతతకు యోగ సాధన మంచి మార్గం

**నాంపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త :** ఈ ప్రపంచంలో మానసిక ప్రశాంతత, నిత్యజీవన చైతన్యానికి యోగ సాధన మంచి మార్గమని ప్రముఖ ఆస్ట్రానమీ గురువు డా. ఆంజనేయులు తెలిపారు. సనాతన యోగా శిక్షణ కేంద్రం నిర్వహించిన యోగ ప్రాముఖ్యత సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంజనేయులు ముందుగా సనాతన యోగ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. మాన వులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా మంచిసాధనమని చెబుతూ యోగా గురువుల యోగ శిక్షణను ప్రశంసించారు. సనాతన యోగా శిక్షణా కేంద్రం అధ్యక్షుడు, యోగా గురువు గాడిపెల్లి శ్రీనివాస్ తమ కేంద్రం ఆసక్తిగల వారికి కొద్దికాలంలోనే యోగా గురువులుగా తీర్చిదిద్దే యోగా ప్రాక్టీషనర్ సర్టిఫికెట్ కోర్సు ను ఉచితంగా ప్రత్యక్ష శిక్షణ, ఆన్‌లైన్ ద్వారా పరోక్ష శిక్షణల ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వివిధ యోగా గురువులు, యోగా సాధకులు, సంగీత గురువులూ పాల్గొన్నారు.

## మెడికల్ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యెగ్గే మలేశం

**అఫ్జల్‌గంజ్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కురుమ సామాజిక వర్గానికి చెందిన పేద కురుమలు ఈ మెడికల్ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యెగ్గె మల్లేశం కోరారు. ముస్లింజంగ్‌పూల్ వంతెన వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం భవనంలో డాక్టర్ మిరియాల అశోక్ కుమార్, డాక్టర్ ఎ.స్వప్న, కొరిడె సుదర్శన్‌రావు, ఒగ్గు కుమారస్వామి, ఊరి రాజేందర్ లా కమిటి బృందం ఆధ్వర్యంలో మెడికల్ సలహా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యెగ్గే మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కురుమ కులస్తులకు అందరికి,అతి తక్కువ ఖర్చుతో సంపూర్ణ ఆరోగ్యం అందించాలని ఉద్దేశంతో ఈసెంటర్‌ను కురుమల కోసం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.300 మంది కురుమ వైద్యులు, ఇక్కడికి వచ్చే పేద కురుమలకు సలహాలు,సూచనలు అందచేస్తారన్నారు. రోజు,రోజుకు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం పేద రోగుల రక్తం తాగుతున్నట్లు ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు క్యామ మల్లేశం,ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కె.శ్రీనివాస్, కట్ట మల్లేశం, కె.నరసింహ, చిగుమల రాఘవేంద్ర, కె.స్వామి, చిట్టం శైలేందర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ కొండ బాలమణి,నగర అధ్యక్షురాలు మిరియాల విజయ, శ్యామల, కె.సునీత, టి.మాధవి, జగదాంబ విజయ తదితదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ రక్షణకు మహిళా ముందుకు రావాలి




భజరంగ్ సేనా మహిళా ప్రధాన కార్యదర్శిగా కృష్ణవేణి ఓరుగంటి

**బేగంబజార్, అక్టోబరు 26ప్రభాతవార్త:** హిందూ ధర్మ పరిరక్షణ కోసం మహిళలు ముందుకు రావాల్సిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉందని తెలంగాణ భజరంగ్ సేనా మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కృష్ణవేణి ఓరుగంటి అన్నారు.ఈమేరకు తెలంగాణ భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావుగుప్త చేతుల మీదుగా ప్రధాన కార్యదర్శిగా కృష్ణవేణి నియామక ప్రతాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు మనోజ్‌మొగులిద్ది, ప్రియాచారి, ఉమాదేవి, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామమందిరం నిర్మాణంపై పుస్తకం రావడం సంతోషం

### పాట్నా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నరసింహారెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు

**చిక్కడపల్లి అక్టోబరు 26 ప్రభాతవార్త:** అయోధ్య రామ మందిర నిర్మాణం విషయంలో న్యాయపరంగా ఎదుర్కొన్న అంశాల ఆధారంగా పుస్తక రూపంలో వెలుగులోకి తీసుకురావడం ఎంతో గొప్పగా ఉందని పాట్నా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం రూప పబ్లికేషన్స్ ఇండియా ఆధ్వర్యంలో కేసు ఫర్ రామ్ ది ఆంటోల్డ్ స్టోరీస్, అనిరుధ్‌శర్మ, శ్రీధర్ పోతరాజు రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధులుగా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్ వి.సుబ్రహ్మణ్యం హాజరవగా ఈ పుస్తకాన్ని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు ఆర్. రవి కుమార్ ఆవిష్కరించారు. జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామమందిరానికి సంబంధించి న్యాయపరంగా పడ్డ కష్టాలు, చిక్కులు అధిగమించి చివరకు ధర్మం గెలిచిందన్నారు. ఎల్వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రామ మందిరం పట్ల అపరిమితమైన భక్తి, నమ్మకంతో ఎన్నో కోర్టులలో గెలుచుకుని సాధించుకున్నామన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

### బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

**మెహిదీపట్నం, అక్టోబరు 26, ప్రభాతవార్త :** విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే ఫీజు బకాయిలలో కోతలు విధించడానికి నిరసిస్తూ ఆదివారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మెహిదీపట్నంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వేముల రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయలలో కోతలు విధించడం కాదు, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలలో కోతలు విధించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలలో కోతలు విధించడాన్ని అనాలోచిత నిర్ణయం అన్నారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం 1లక్ష 40 వేల కోట్లు అప్పు తెచ్చింది అన్నారు. 3 లక్షల కోట్లు పన్నులు వచ్చాయని, ఆరు లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని అన్నింటికీ నిధులు కేటాయిస్తూ ఫీజు బకాయిలకు మాత్రం నిధులు విడుదల చేయకపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మూసి సుందరీకరణ పై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుపైలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయి అన్నారు. ప్రభుత్వం అద్దె భవనాలకు సకాలంలో అత్య చెల్లించకపోవడంతో ఓనర్లు వసతి గృహాలను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలను చెల్లించడంతోపాటు, అదే భవనాలకు అదే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో రాంబాబు, వినయ్, పృద్వి, అర్జున్, ప్రీతం, రాహుల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి నిరసన తెలుపుతున్న వేముల రామకృష్ణ

## హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలి

**తలకొండపల్లి, అమంగల్ అక్టోబరు 26, ప్రభాతవార్త:** టిడబ్ల్యూజేఎఫ్ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు. ఆదివారం ఆమనగల్ పట్టణ కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టులకు అక్రిడేషన్స్, హెల్త్ కార్డు, ఇండ్ల ప్లాట్ల కొరకై టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సాధించేవరకు పోరాడుతామని అన్నారు. ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులంతా ఐక్యతతో ముందుకు సాగి మనకు దక్కాల్సిన హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందించేలా పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేసిన జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు యూనుస్,టిడబ్లుజెఎఫ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి నరేష్, బ్లాక్ గౌరవ అధ్యక్షులు నర్సింహ్మా, ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి, కోశాధికారి యాదగిరి, సంఘం సభ్యులు తూర్పు శ్రీను, ఆఫీజ్, శేఖర్, ఇమ్రాన్, ఖలీమ్, యాదగిరి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కడ్మూరు మాజీ సర్పంచ్ సలీమాబీ మృతి

**పూడూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ తాజామాజీ సర్పంచ్ సయ్యద్ సలీమాబీ ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. 2019నుండి2024 జనవరి వరకు గ్రామ సర్పంచుగా విశేష సేవలందించిన సలీమాబీ గతకొంతకాలంగా అనారోగ్యానికి గురై హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఆసుపత్రిలో ఆదివారం ఉదయం ఆమె ఆరోగ్యం విషమించి తుదిశ్వాస విడిచారు. అదేరోజు సాయంత్రం ఆమె పార్థీవదేహాన్ని స్వగ్రామం కడ్మూరుకు తెచ్చి నూర్(జామా) మసీదులో ఉంచి మతపెద్దల మధ్యప్రార్థనలు చేసిన అనంతరం స్థానిక ఖబ్రస్థాన్(స్మశానవాటిక)లో మస్లీం లాంచనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆమె అంతిమయాత్రలో పాల్గొని నివాళ్లు అర్పించారు.



కడ్మూరు మాజీ సర్పంచ్ సలీమాబీ ఫైల్‌ఫోటో

## 515 మందికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో



ఉచితవైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆదివారం నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి అన్యూహ స్పందన లభించింది. వెంకటాపూర్‌లోని నీలిమ ఆస్పత్రి వారు అన్నోజిగూడ అయ్యప్ప దేవాలయ ఆవరణలో నిర్వహించిన వైద్యశిబిరానికి దాదాపు 515 మందికిపైగా హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. రోగులకు పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆస్పత్రి క్యాంపు కో ఆర్డినేటర్ తెలిపారు. నీలిమ ఆస్పత్రి వారు దాదాపుగా 113 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి యాబ్బై శాతం రాయితీ కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెల 9 వ తేదిన గర్భిణీలకు కార్డులు పొందిన వారికి ఉచిత వైద్యాన్ని అందిస్తున్నట్లు ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. ఉచిత వైద్యసేవలు అందిస్తున్న నీలిమ ఆస్పత్రి యాజమాన్యానికి అన్నోజిగూడ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## 'హలో మాల ఛలో ఢిల్లీ' గోడ పత్రిక ఆవిష్కరణ

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 26, ప్రభాత వార్త:** మాల కులస్తుల రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబరు 26న తలపెట్టిన హలో మాల ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు చిప్పల నర్సింగ్‌రావు అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదివారం హలో మాల ఛలో ఢిల్లీ కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. వచ్చే నెల నవంబర్ 26వ తేదిన పార్లమెంటు సిట్ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ హాజరవుతారని తెలిపారు. మాలల ఆస్తిత్వం ఆత్మ గౌరవం కొరకు జరిగే సభను మలాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మాల మహానాడు నాయకులు పివి. రమణ, శ్రీనివాస్, జి. బీములు, ఎన్. పుల్లయ్య, ఎ. మల్లేష్, జి. శ్రీనివాస్, కె. శ్రీనివాస్, టి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న డాక్టర్ రవీంద్రయాదవ్

**కొడంగల్,అక్టోబరు 26 ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణ యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక గాడిబాయి శివాలయంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు డాక్టర్ రవీంద్రయాదవ్, కృష్ణయాదవ్, బత్తుల నర్సింహ యాదవ్, ఆశప్పయాదవ్‌ల అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సల్కర్‌పేట్ మహేష్‌యాదవ్,ప్రధాన కార్యదర్శిగా పసుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా పాషం మోహన్‌యాదవ్, యాలాల్ నవీన్‌యాదవ్, కుశగాదరి శాంతుకుమార్, కార్యదర్శులుగా గొల్ల వెంకటయ్య, బండి వినోద్‌యాదవ్, ఏటిగడ్డ మల్లేష్, కోశాధికారిగా కకొండెటి సురేష్‌యాదవ్, కార్యవర్గ సభ్యులుగా గొల్ల వెఎంకటేష్, కొండెటి శ్రీనివాస్‌లింగం, పాష్ మోహన్ బుల్లెట్, గొల్ల అనంతయ్యయాదవ్, సన్నియాదవ్, మనిగిరి అంజనేయులు, గొల్ల యాదగిరి యాదవ్, నాయికోటి అనంద్‌యాదవ్, ఏటిగడ్డ కాశప్పయాదవ్, పోలేపల్లి శేఖర్‌యాదవ్, స్కర్‌పేట్ రఘుయాదవ్, ర్యాలపేట్ నవీన్‌యాదవ్‌లతో పాటు సలహాదారులుగా మనిగిరి రమేష్, ఉట్కూర్ రాజు(శ్రీనివాస్)లను ఎన్నుకున్నారు.



కొడంగల్‌లో సంతకాల సేకరణలో పాల్గొన్న కెడిపి,జేఏసీ నాయకులు

## మెడికల్ కళాశాల తరలింపును వెనక్కు తీసుకోవాలి

**కొడంగల్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అప్పాయిపల్లిలో నిర్మించాలనుకున్న మెడికల్ కళాశాల, పాతకొడంగల్‌లో సమీకృత గురకులాల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని మాజీ ఎంపీపీ రతన్‌లాల్ లాహోటీ అన్నారు. ఆదివారం కొడంగల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో కెడిపి, జేఏసీ కమిటీ అద్వర్యంలో మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కొడంగల్ అభివృద్ధికి నోచుకోలేదని, కొడంగల్ ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో అభివృద్ధి జరుగుతుందని భావిస్తే తీసుకువచ్చిన విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించడంతో కొడంగల్ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కొడంగల్ ప్రాంతం విద్య, వైద్యానికి నోచుకోలేదని మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల ఏర్పాటు చేస్తు మరికొన్ని విద్యాసంస్థలను తీసుకువచ్చి కొడంగల్ ఎడ్యూకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలన్నారు. ఒకే ప్రాంతానికి విద్యా సంస్థలను తరలించడంతో మిగితా ప్రాంతాల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రం అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి సారించాలన్నారు. ఇప్పటికైనా సీఎం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెడిపిజేఏసీ కోకన్వీనర్ గంటి సురేష్‌కుమార్, ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, యు.రమేష్‌బాబు, సూర్యానాయక్, నవాజ్,భీంరాజ్, మధుసుదన్‌యాదవ్, రవీందర్‌నాయక్,పాండ్యానాయక్, వహీద్, చిన్నయన్న, బుచ్చప్ప, రుక్మోద్దీన్, పకీరప్ప, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి రూ.30 లక్షలతో షెడ్డు



శంకుస్థాపన చేస్తున్న నాయకులు

**దుద్యాల్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని స్వయంభుగా వెలిసిన పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్ పేర్కొన్నారు. దేవాలయం ఆవరణవలో రూ.30 లక్షలతో ఓ షెడ్డు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ దేవిని దర్శించుకునేందుకు మంగళవారం, శుక్రవారం, ఆదివారం వికారాబాద్, మహబుబ్ నగర్, నారాయణపేట్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వస్తుంటారు. వారి సౌకర్యార్థం గదులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ఈ షెడ్డు ను భక్తులకు గానీ, దేవాలయం అవసరాలకు గానీ వినియోగించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కడా ప్రత్యేక నిధులతో ఈ షెడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజెందర్ రెడ్డి, కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, ఆలయ చైర్మన్ జయరాములు, డైరెక్టర్లు మండల కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, కృష్ణ, కుమార స్వామి, చంద్రయ్య, నర్సింహ, వెంకటయ్య గౌడ్, యాదయ్య గౌడ్, రాములు, బ్యాగరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## లింగమూర్తి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

**షాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** మిద్దేంగూడ, మల్లారెడ్డి గూడా గ్రామ శివారులో ఉన్న లింగమూర్తి దేవాలయానికి ఆదివారం గ్రామస్తులు భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి తమ వంతుగా ముద్యం గూడ మాజీ ఎంపిటీసీ కుమ్మరి చెన్నయ్య, అమీర్పేట గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితర గ్రామస్తులు, ఇతరులు కలిసి సుమారు రూ. 20 లక్షల వరకు విరాళాలు చేస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ విరాళాలతో ఆలయాన్ని పునర్నిర్మిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలోమాజీ ఎంపిపి వెంకటయ్య, ముధ్యంగూడ, మల్లారెడ్డి గూడ గ్రామాల మాజీ సర్పంచ్ లు సుదర్శన్, పరిగి గణేష్ గౌడ్, నాయకులు లింగం, గోవర్ధన్ రెడ్డి, నర్సింలు, వెంకటయ్య, రాపోలు నర్సింహులు, ప్రతాపరెడ్డి, పురుషోత్తం, నరసింహ రెడ్డి, మాణిక్యం సిద్దాపురం శివ, నవీన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్‌లో పోలీసు గస్తీ

**-మరుగుదొడ్లకు సమితి తీర్మానం..పనులు ప్రారంభం**

**ఘట్‌కేసర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గురుకుల్ పురోభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలి గురుకుల్ పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. గురుకుల్ విద్యాసంస్థ ఆవరణలో గురుకుల్ పరిరక్షణ సమితి కన్వీనర్లు అంకం సురేశ్‌కుమార్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డిల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గురుకుల్ నిర్వహణ, విద్యార్థుల సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు, పారిశుద్యం, సౌకర్యాల కల్పనపై మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పూర్వవిద్యార్థులు చర్చించారు. ఇటీవల వారు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవ లక్ష్మణ్, ఆర్యసమాజ్ సభ్యులు విఠల్‌ను కలిసి గురుకుల్ పరిస్థితిపై తెలియజేసి అవసరమైన చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలని కోరారు. గురుకుల్‌లో మరుగుదొడ్లు లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వాటిని నిర్మించాలని నిర్ణయించారు. గురుకుల్‌లో ప్రహారిగోడ లేకపోవడంతో లోపలికి వచ్చి గంజాయి, మద్యం తాగుతున్నారని అసాంఘిక కార్యకలాపాల నివారణకు చర్యలు తీసుకోవాలని వారు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామిని కలిసి వినతిపత్రం అందజేయగా ఆయన ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డితో కలిసి సందర్శించి పోలీసు గస్తీని ఏర్పాటు చేయించారు. గురుకుల్ పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరిగి చెత్త చెదారం పేరుకుపోయిందని పరిశుభ్రత పనులు చేపట్టాలని వారు మున్సిపల్ కమిషనర్ పి.రాజేశ్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేయగా పారిశుద్య కార్మికులతో పారిశుద్య పనులు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డిలతో పాటు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగులు, వయోవృద్ధులకు వీల్‌చైర్స్ పంపిణీ

**-యూత్ ఫర్ సేవ వితరణ**

**ఘట్‌కేసర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** సమాజంలో ప్రజాహితం చేసే సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా ఉంటాయని సామాజిక కార్యకర్త విప్పర్ల హనుమాన్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని స్వామి వివేకానంద యువజన సంఘం ఆవరణలో ఆదివారం యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో 15 మంది వికలాంగులు, వయోవృద్దులకు వీల్‌చైర్స్ పంపిణీ చేశారు. హనుమాన్ ముఖ్యఅతిధిగా విచ్చేసి వికలాంగులకు, వృద్దులకు వీల్‌చైర్స్‌ను అందజేసి మాట్లాడారు. యువత సామాజిక సేవలో ముందుంటూ విధివంచితులకు తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. యూత్ ఫర్ సేవా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మెంగ అరవింద్ ఆధ్వర్యంలో వీల్‌చైర్స్‌ను పంపిణీ చేయగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన సేవా సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, మాజీ వార్డుసభ్యులు సోమసాని రమేశ్, బర్ల దేవేందర్, నాగభూషణం, దంతూరి గోపాల్‌గౌడ్, సాయికృష్ణ, అంకం చంద్రకాంత్‌యాదవ్, ఉదయ్, శివరాత్రి సురేశ్, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.




వికలాంగులకు వీల్‌చైర్స్ పంపిణీ చేస్తున్న యూత్ ఫర్ సేవ సభ్యులు



మెడికల్ అసోసియేషన్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

## మెడికల్ అసోసియేషన్ భవనానికి రూ.2 లక్షల విరాళం

**అందచేసిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి**

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి**

**షాద్‌నగర్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని చేగుర్ రోడ్డులో షాద్ నగర్ తాలుకా కెమిస్ట్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ అసోసియేషన్ వారు షాద్ నగర్ పట్టణ ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలని తనవంతుగా భవన నిర్మాణనానికి రెండు లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ ప్రారంభోత్సవంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్, బీఆర్ఎస్ నాయకులు గౌస్ జానీ, దినేష్ సాగర్ మరియు మెడికల్ అసోసియేషన్ సభ్యులు కొట్టె మల్లికార్జున్, శ్యామ్, సురేష్, సయ్యద్ ఖాదీర్ తదితరులు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సదర్ సమ్మేళనం వేడుకలకు మీడియా సహకారం అందించాలి

**షాద్‌నగర్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** నవంబర్ 2న షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనం వేడుకలకు మీడియా సహకారం అందించాలని సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దంగు శ్రీనివాస్ యాదవ్ కోరారు. టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కెపి) ఆధ్వర్యంలో ఉప్పల జర్నలిస్టులను కలుసుకున్న నాయకులు సదర్ సమ్మేళనం వాల్ పోస్టర్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఖాజాపాషాతో పాటు రిపోర్టర్లు రాఘవేందర్ గౌడ్, శరత్, నరసింహారెడ్డి, శ్రీనివాస్, జగన్ తదితరులను యాదవ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నడికుడ రఘునాథ్ యాదవ్, మాధవులు యాదవ్, బాలరాజు యాదవ్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మున్నూర్ కాపు మహాసభ మాజీ ఉపాధ్యక్షులు శంకర్

## పేద విద్యార్థుల ఉన్నత చదువుకు చేయూతనిస్తా

**కొడంగల్, అక్టోబరు 26 ప్రభాతవార్త :** విద్యాభివృద్ధి ద్వారానే సమాజాభివృద్ధి సధ్యమవుతుందని రాష్ట్ర మున్నూర్‌కాపు మహాసభ మాజీ ఉపాధ్యక్షులు నిమ్మ శంకర్ పేర్కొన్నారు. కాచిగూడ మూన్నుర్‌కాపు భవన్‌లోని మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో కొడంగల్ ప్రాంతానికి చెందిన బీఎస్‌సీ, ఏహెచ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కుమారి బాకారం నాగలక్ష్మి ఫీజు నిమిత్తం రూ.30వేల ఆర్థిక సహాయాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త మహాసభ మాజీ ఉపాధ్యక్షులు నిమ్మ శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మ శంకర్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులు పేదరికం వలన విదన్యకు దూరం అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పేద మున్నూర్‌కాపు విద్యార్థుల ఉన్నత చదువులకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వేంకటేశ్వర్‌రావు, కొడంగల్ మున్నూర్‌కాపు సంఘం అద్యక్షులు బాకారం చంద్రశేఖర్ కొండూర్ వినోద్‌కుమార్, పుంజుల దత్తుమూర్తి, నప్పిడి శ్రీనివాస్‌రావు, చెలిమేల రమేష్‌కమార్, కెఎస్,ఆనంద్, కె.నర్సి రెడ్డి, కె.రమేష్, అర్గె ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ వెంకట్రామశర్మ దంపతులకు సన్మానం



వెంకట్రామశర్మ దంపతులను సత్కరిస్తున్న సత్యనారాయణ తదితరులు

**కీసర, అక్టోబరు 26 ప్రభాతవార్త :** కీసర సమీపంలోని సెరినిటీ మోడల్ హైస్కూల్‌లో ఆదివారం బ్రహ్మశ్రీ మార్తి వెంకట్రామశర్మ దంపతులను ఘనంగా సన్మానించారు. శారదాంబ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికి నూతన వస్త్రాలు బహుకరించి సంఘ సభ్యుల, అభిమానుల, దాతల, వారి శిష్యగణముల సమక్షంలో సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మార్తి సత్యనారాయణ, సెరినిటీ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ నోముల జంగారెడ్డి, సంఘం అధ్యక్షులు జయంతి రామకృష్ణ, కార్యదర్శి కాజా గంగాధరరావు, సీనియర్ సిటిజెన్ సంఘం అధ్యక్షులు కృష్ణస్వామి, బ్రహ్మణ సంక్షేమ సంఘం మహిళా విభాగ అధ్యక్షురాలు భాస్కర సుజాతమ్మలు హజరై హిందుమత అభివృద్ధికి స్మార్త, వేద అభివృద్ధి ఎంతో అవసరమని, దానికి కృషి చేసిన మార్తి వేంకట్రామశర్మ స్మార్తకిరిటీ అనే బిరుదు తగినదని వక్తలు వారి సంతోషాన్ని తెలిపారు. శారదాంబ బ్రహ్మణ సంఘం కోశాధికారి సిహెచ్.భానుమూర్తి సమావేశమునకు తమ విలువైన సమయం కేటాయించి హజరైన ప్రతిఒక్కరికి, కార్యక్రమానికి అన్ని విధాలా సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## నందిగామలో యోగ క్లాసులు ప్రారంభం

**పాల్గొన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్**



నందిగామ హైస్కూల్‌లో సరస్వతి దేవికి పూజలు చేసిన మాజీ జడ్పీటీసీ ఈట గణేష్

**నందిగామ, అక్టోబరు 26 ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యం అని.. యోగా వల్ల శరీరానికి మానసిక ప్రశాంతతను సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ క్లాసులు ప్రారంభించే ముందు సరస్వతి దేవికి పూజలు చేశారు. ఈ పూజలో విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్ బి కృష్ణ యాదవ్, మొరుసు నర్సింలు, రవి కుమార్, షాద్నగర్ నుండి వచ్చిన యోగ గురువులు, స్థానిక యువకులు తదితరులు ఉన్నారు.

## మంచి నీటికోసం భగీరథ ప్రయత్నం

**పైపులైన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ**



చంద్రాయన్ గూడ వద్ద పైప్ లైన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

**నందిగామ, అక్టోబరు 26 ప్రభాతవార్త :** నందీశ్వరుని కృపతో నందిగామకు నీటి సమస్య తలెత్తనీయనని , పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవకు తమ జీవితం అంకితం అని మాజీ సర్పంచ్, జిల్లా ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండలం చంద్రాయన్ గూడ శివారులో మంచినీటి పైప్ లైన్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండదండలతో ఊరి కోసం ప్రజల దాహార్తి తీర్చడం కోసం తలపెట్టిన ఈ యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత మాదారం సుధాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కృష్ణ గౌడ్, డైరెక్టర్ రామస్వామి గౌడ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు,నాయకులు గడ్డమీది మహేందర్, అభిషేక్, చెరసాని

## చుక్కాపూర్‌లో తాళం పగలగొట్టి చోరీ



చోరీకి గురైన ఇల్లును పరిశీలిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్

**తలకొండపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోరీ ఘటన కలకలం సృష్టించింది. స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం.. చుక్కాపూర్ గ్రామానికి చెందిన కల్లు రాజేందర్‌రెడ్డి ఈనెల 24న హైదరాబాదులోని తమ బంధువుల గృహప్రవేశం కోసం ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. అనంతరం తిరిగి శనివారం ఉదయం వచ్చారు. ఇంటి తాళాలు పగలగొట్టి, బీరువా తెరిచి ఉండడంతో ఆందోళన గురయ్యారు. ఆరు గ్రాముల బంగారు ఉంగరం, 20 తులాల వెండి గొలుసులు చోరీకి గరయ్యాయి. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తునట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.



జూదరులను అదుపులోకి తీసుకున్న సిఐ రేణుకరెడ్డి

## 19 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

-2 లక్షల 19వేలు, పలు వాహనాలు సీజ్

**రేగోడ్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 19 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొండాపూర్ గ్రామ శివారులో హైద్రాబాద్, ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లోని పటాన్‌చెరు, శంకర్‌పల్లి, జనవాడ, చేవెళ్ల, అల్వాల్ ప్రాంతాలకు చెందిన వారితో పాటు మండలానికి చెందిన పలువురు రహస్యంగా జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకుని పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించి జూదరులు తమ కాళ్లకు బుద్ధిచెప్పే అవకాశం ఇవ్వకుండా చాకచక్యంగా జూదరులను అదుపులోకి తీసుకున్నామన్నారు. జూదరుల నుంచి 2 లక్షల 19వేల రూపాయలతో పాటు సెల్ ఫోన్లు, కార్లు, ఆటో, బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. పేకాట ఆడుకునేందుకు స్థలాన్ని కేటాయించిన వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని, స్థలాన్ని ఆర్‌డిఓ అనుమతితో సీజ్ చేస్తామని హెచ్చరించారు. జూదం ఆడుతున్నట్లు సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సిఐ రేణుకరెడ్డి పేర్కొన్నారు.

## అనారోగ్యానికి గురైన ఏఈఓ శ్వేత

-దాతల సహకారం కోసం ఎదురుచూపులు

**మనూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండలంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్వేత అనారోగ్యానికి గురికావడంతో ( 2 కిడ్నిలు మార్చాల్సి ఉన్నందున) హైద్రాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటోంది. ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న శ్వేత వారానికి మూడుమార్లు డయాలసీస్ చేయించుకుంటూ ఆర్థికంగా చతికిల పడింది. అప్పులు చేసి వైద్యం చేయించు కున్నా ఆరోగ్యం కుదుటపడకపోగా ఆరోగ్య పరిస్థితి మరీ దయనీయంగా మారడంతో పాడైన రెండు కిడ్నీలు మార్చాలని వైద్యుడు పేర్కొనడంతో శ్వేత తండ్రి బిరాదార్ శ్యామ్‌రావు కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు రాగా కిడ్నీ మార్పిడికి 40లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలపడంతో వైద్యం అందుకునే పరిస్థితి లేకుండా పోయింది. దాతలు ఆపన్నహస్తం అందిస్తే వైద్యం చేయించుకునే పరిస్థితి ఉండటంతో ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని శ్వేత కుటుంబ సభ్యులు వినతి చేస్తున్నారు. మానవత్వం కల్గిన దాతలు ఫోన్‌పే, గూగుల్‌ఫే నంబర్లకు (8106222943/9440754710) డబ్బులు పంపి ఆదుకోవాలని శ్వేత కుటుంబ సభ్యులు వినతి చేస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న ఏఈఓ శ్వేత

## యూసఫ్ కుటుంబానికి అండగా ఉంటా

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట, అక్టోబరు 26 (ప్రభాతవార్త):** సదాశివపేట పట్టణానికి చెందిన యూసఫ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వికసిత్ భారత అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

**నర్సాపూర్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** దేశ అభివృద్ధి కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేపడుతున్న వికసిత్ భారత్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ 127 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం నర్సాపూర్ బిజెపి నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ తో కలిసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల్లోని ప్రజలకు వివరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకు జిల్లాలోని ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ తో పాటు జిల్లా కార్యదర్శి బాదే బాల్ రాజ్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు గుండం శంకర్, పట్టణ అధ్యక్షులు నీరుడు చంద్రయ్య, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘసాని రాజు, బోర్ వెల్ రామ్ రెడ్డి, నాయకులు నరేందర్ సదానందం తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 26 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డుకు చెందిన నల్ల కుమార్ తన భార్య లత, పిల్లలు దుర్గాప్రసాద్, జస్మితతో ఒకప్పుడు చాలా బతికిన కుటుంబం కానీ ఆరోగ్య సమస్యతో నల్ల కుమార్ మరణించడంతో వారి కుటుంబం దయనీయ స్థితికి చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు ఆదివారం వారి కుటుంబానికి రూ.3.5వేలు విలువైన నిత్యావసర సరు కులు, రూ.11.5వేలు నగదును అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు మంగిలిపల్లి కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు కొట్టాల శ్రీను, గుర్రం తులసిదాస్, టెంటు నర్సింలు, గంగిశెట్టి రమేష్, పెద్దూరి శ్రీనివాస్, ఇబ్రహీం, గంగిశెట్టి నర్సింలు, డాక్టర్ రహిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు

### కోర్టు తీర్పును అమలు చేయాలి

## బకాయి డిఏలు చెల్లించాలి

-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై జ్ఞాన మంజరి

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** డిఎస్సి 2003 టీచర్‌లపై హైకోర్టు తీర్పును అమలు చేయాలని, బకాయి పడ్డ డిఏలను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే అశోక్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటి సమావేశం పట్టణంలోని కేకే భవన్‌లో జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై జ్ఞాన మంజరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన హామి మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు డిఎలు అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను ప్రతి నెల 700 కోట్ల రూపాయలను విడుదల చేయాలన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 57 రూల్‌కు అనుగుణంగా హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు డిఎస్సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం ప్రకటిస్తూ అమలు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం అభినందనీయమని, డిప్యూటేషన్ ప్రక్రియతో ఉపాధ్యాయులు సర్దుబాటు చేయడం సరికాదని, అందుకు ఉపాధ్యాయుల కొరత ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో విద్యావలంటీర్లను నియమించాలని సూచించారు. కేజీబీవీ, యుఆర్‌ఎస్‌లలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమ్మె కాలపు వేతనాన్ని విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బబి సాయిలు, ఉపాధ్యక్షులు జే కాశీనాథ్, ఎం సువర్ణ, కోశాధికారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎం షామయ్య, బి యశప్ప, ఎం నరసయ్య, వి అనురాధ, బి సాయి తేజ, ఎ జగన్మోహన్, ఎం నరసయ్య, ఆర్ సింహాచలం, సిహెచ్ విఠల్, కే హరిసింగ్, ప్రశాంత్, ప్రసన్న, రెసిడెన్సియల్ పాఠశాలల రాష్ట్ర నాయకులు మోసిన్, కేజీబీవీ యుఆర్ఎస్ నాయకులు జి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది

భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే

**మనూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండల పరిధిలోని ధన్వార్, ఉసిరికెపల్లి, బాదల్‌గావ్, డావూర్ గ్రామాల్లో ఇటీవల ఆనారోగ్యం, వయసు మీద పడి మరణించి వ్యక్తుల కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైరం చెబుతూ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు పటేల్, మాజీ జడ్పీటిసి సభ్యులు నాగేందర్ పటేల్, మాజీ సర్పంచులు నాగన్న, జనార్ధన్‌రెడ్డి, రాజేందర్‌రావు, నాయకులు కిషన్‌రావు పటేల్, మన్నన్, గాలిరెడ్డి, నర్సింలు, విఠల్, నరసింహారెడ్డి, విఠల్, హనుమారెడ్డి, ఖదీర్, వెంకట్‌రావు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## బోరంచ ఆలయం ముందు రేకుల షెడ్ ఏర్పాటు

-దాతను సన్మానించిన ఆలయ కమిటి

**మనూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జోగిపేట మండలం తాడ్మనూర్ గ్రామానికి చెందిన బోయిని లక్ష్మీ నరసింహులు మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీ నల్లపోచమ్మ ఆలయం ముందర రాజగోపురం వద్ద 1లక్ష 18వేల 8వందల రూపాయలతో రేకుల షెడ్‌ను ఏర్పాటు చేశారు. ఆలయానికి అమ్మవారిని దర్శించుకునేందుకు ఆయా ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్‌ను ఏర్పాటు చేసినట్లు దాత లక్ష్మీనరసింహులు పేర్కొన్నారు.

అంతకు ముందు ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా దాత కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బెల్లాపురం మల్లయ్య, అలయ అర్చకులు సిద్దయ్యస్వామి, శ్రీకాంత్ స్వామి, నగేష్ స్వామి, ప్రవీణ్ స్వామి, ఆలయ సిబ్బంది శేఖర్, భక్తులు గొల్ల పావని నర్సింహులు తదితరులు పాల్గొని దాతను శాలువాతో సత్కరించారు.



బోరంచ నల్లపోచమ్మ ఆలయానికి రేఖుల షెడ్ ఏర్పాటు చేసిన దాతను సన్మానిస్తున్న దృశ్యం

## రోడ్డు పక్క బావి వద్ద బారికేడ్ల ఏర్పాటు




రోడ్డు పక్క బావి వద్ద బారికేడ్ల ఏర్పాటు చేసిన పోలీసులు

**మనూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైకోడ్ గ్రామ శివారులో మండల కేంద్రమైన మనూర్‌కు వెళ్లే రోడ్డు పక్కలో ప్రమాదకరంగా ఉన్న బావి వద్ద ఆదివారం బారికేడ్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. శనివారం మైకోడ్ గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదావశాస్తు బావిలో పడి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ప్రమాదకరంగా మారిన బావిని దృష్టిలో పెట్టుకుని అటుగా ప్రయాణించే వారు, వాహన చోదకులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. ఎదురుగా వచ్చే వాహనం బావి దాటాకే తమ వాహనాన్ని ముందుకు పోనివ్వాలన్నారు. రోడ్డుపై అతివేగంగా కాకుండా నిదానంగా వాహనాన్ని తోలుతూ గమ్యానికి క్షేమంగా చేరుకోవాలని ఎస్ఐ కోటేశ్వరరావు మండల ప్రజలకు సూచించారు.

## పాఠశాలలో కనీస సౌకర్యాల కోసం నా వంతు సాయం చేస్తా

విద్యార్థులకు యూనిఫాం అందజేసిన హనుమంతుగుప్తా

**గజ్వేల్, అక్టోబరు 26 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ హనుమంతుగుప్తా విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు యూనిఫాం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాల కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు కాంట్రాక్టర్ హనుమంతుగుప్తా ఏకరూప దుస్తులు అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, వకుల, కల్పన తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న హనుమంతుగుప్తా

## ఆత్మరక్షణకు థైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగం




విద్యార్థినికి బెల్ట్, సర్టిఫికెట్ అందజేస్తున్న దేశబోయిన నర్సింలు

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 26 (ప్రభాతవార్త):** అసాధారణ పరిస్థితుల్లో తమను తాము రక్షించుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణగా సహాయపడతాయని, బలం, వేగం, ఓర్పు మరియు సమతుల్యతను శారీరక వ్యాయామంను పెంచుతాయని సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిన నర్సింలు, థైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నారన్నగారి రాంమోహన్‌రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి కుంట సత్యంలు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు మైదానంలో థైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ మార్షల్ హార్ట్స్ మానసిక బలాన్ని పెంపొందించుకోవడానికి సహాయపడతాయని, కొట్టడం, విసరడం, పట్టుకోవడం వంటి వివిధ రకాల పోరాట పద్దతులను పోరాట వ్యూహాలు నేర్పుతాయని తెలిపారు. థైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి మాట్లాడుతూ మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని, విద్యార్థినీ, విద్యార్థులు మీరు నేర్చుకున్న ఒలంపిక్ రికగ్నైస్డ్ థైక్వాండో విద్యకు సంబంధించిన సర్టిఫికెట్ మీ యొక్క భవిష్యత్తులో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోయిల ఆంజనేయులు, చంద్రశేఖర్, శ్రావణ్, విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

-సిఐటియు కార్యదర్శి మహిపాల్

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికులకు ప్రతి నెల వేతనాలు అందించకుంటే వారు వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ ప్రశ్నించారు. ఆదివారం శ్రామిక భవన్‌లో జహీరాబాద్ ఏరియా మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి మహిపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వండేది పేద మహిళలు అని, భోజనం వండేందుకు అరువుపై సరుకులు ఎలా తెచ్చుకునేది కష్టం అని తెలిసి కూడా ప్రభుత్వం వారికి అందించే అర కొర వేతనాలు సైతం ప్రతి నెల చెల్లించకుంటే ఎలా అని నిలదీశారు. కార్మికులకు 2 నెలల బిల్లులు అందాల్సి ఉందని, వేతనాలు అందక కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అర్థాకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు బకాయి వేతనాలు అందించడంతో పాటు ప్రతి నెల వేతనాలు అందించాలని మహిపాల్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు, ఆయా మండలాల యూనియన్ నాయకులు సావిత్రమ్మ, బేగం బీ, లక్ష్మమ్మ, సుగుణమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న కార్పొరేటర్




భెల్ టౌన్‌షిప్‌లో కార్తీక వనభోజనంలో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** భెల్ టౌన్ షిప్‌లోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో బెస్త గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. కార్తీక దీపాలు వెలిగించి, అమ్మవారికి పూజలు నిర్వహించి భజనలు చేస్తూ, సామూహికంగా భోజనాలు చేశారు. కార్యక్రమంలో భెల్ బెస్త సంఘం అధ్యక్షులు విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు రామచంద్రం, రాజ్‌కుమార్, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు

## వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణం

**రామంద్రాపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ దైవ చింతనతో రోజులు గడపాలని, దైవ కృపతో జీవితానికి మోక్షం దక్కుతుందని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డిలు అన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని ఎమ్మెల్సీ నివాస గృహంలో ఆదివారం శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి,ఆత్మరక్షణకు కరాటే అవసరం



కరాటే విద్యార్థులతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట,అక్టోబర్26(ప్రభాతవార్త):** ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గత నెల సెప్టెంబర్ 24వ తేదీ నాడు గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ కరాటే ఎగ్జామినేషన్లో సదాశివపేట నుండి 20 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రం డైరెక్టర్ అయిన కనిగిరి శంకర్ గౌడ్ అన్నారు. ఈ పోటీలలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం నుండి 70 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో సదాశివపేట నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరందరూ కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించినందుకు గాను వారికి జపాన్ కరాటే అసోసియేషన్ చోటా ఖాన్ స్టైల్ కరాటే జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందించి శాలువాలతో విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుజాత, అనిత, వసంత, అశోక్, శివలీల, బస్వరాజ్, వెంకట్‌రాంగౌడ్, రామక్రిష్ణ, శంకర్, సుష్మస్వరాజ్, పూఇత, విజయ్, హారిక, నవతేజ, సాత్విక్‌రాజ్, శివకేశవ్, ప్రశాంత్, అనూష, నవతేజ, మణితేజ కరాటే మాస్టర్లు శంకర్‌గౌడ్, సుదర్శన్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుభవమంటప ఉత్సవాలను జయప్రదం చేయండి

- మహాలింగ స్వామి

**నారాయణఖేడ్, అక్టోబరు 26 ప్రభాతవార్త :** నవంబర్ 29, 30 తేదీల్లో బసవకళ్యాణంలో జరగనున్న అనుభవమంటప ఉత్సవాలను జయప్రదం చేయాలని మహాలింగ స్వామి భక్తులను కోరారు. ఆదివారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని బసవ మంటపంలో ఉత్సవాల కరపత్రాలను స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ బసవేశ్వర ఆశయాలను కొనసాగిస్తూ ఆయన బోధనల ప్రకారం జీవించడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది అని భక్తులకు సూచించారు. డాక్టర్ బసవలింగ పట్టదేవరు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు కర్ణాటక రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవనున్నారని స్వామి పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత సమాజ నాయకులు శంకర్ పటేల్, సంగుశెట్టి, శివకుమార్ పాటిల్, ప్రతాప్, అశోక్, రాజు రాజప్ప తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్

**ములుగు, అక్టోబరు 26 (ప్రభాతవార్త):** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ములుగు, క్షీరసాగర్, తునికిబొల్లారం, నర్సాపూర్, సింగన్నగూడ, కొట్యాల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారి గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర అందించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, వైస్ చైర్మన్ కొడిత్యాల ప్రభాకర్‌గుప్తా, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు కొన్యాల శ్రీనివాస్‌రెడ్డి, రాములుగౌడ్, కెవిఆర్ ఫౌండేషన్ అధినేత కొన్యాల బాల్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు శ్రీను, వాజిద్, మహేందర్, మల్లేష్, నరసింహారెడ్డి, సీఈఓ రమేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.



సింగన్నగూడలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## కొనుగోలు కేంద్రాల్లోని రైతులకు మద్దతు ధర

-మాజీ ఎంపిపి అధ్యక్షులు సుభాష్‌రెడ్డి

చౌటకూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తాము పండిచిన వరి ధాన్యంను తరలిస్తే మద్దతు ధరను అందుకుంటారని మాజీ ఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చక్రియల్‌లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆత్మ కమిటి చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్‌లతో కలిసి సుభాష్‌రెడ్డి ప్రారంబించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కాంటాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ భానూరి లక్ష్మయ్య, చక్రియల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నరోళ్లపాటి రాజశేఖర్, నాయకులు రాములు, కలాలి ఈశ్వర్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, తుంగ పండరి, రాజిరెడ్డి, శ్రీహరి, డీలర్ల సంఘం అధ్యక్షులు దేవదాస్, గణేష్, మహేందర్‌గౌడ్, సత్యనారాయణ, వాసురెడ్డి, మన్నె నర్సింలు, నీరుడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



చిక్రియల్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు